# అభివృద్ధిని గడపగడపకూ చేరవేద్దాం

- కాంగ్రెస్ రైతు దగా కోరు పార్టీ
- నకిరేకల్ ప్రచారంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- పాల్గొన్న ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్



నకిరేకల్ ప్రచారంలో మాట్లాతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, పక్కన ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

నకిరేకల్, అక్టోబర్ 16 : సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని గడపగడపకూ చేరవేద్దాం..మనల్ని ఆదరించేవారే తప్ప..కాదనేవారు ఎవరూ ఉండరని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఆర్ఎస్ నుంచి బీఫామ్ అందుకున్న చిరుమర్తి లింగయ్య మొదటిసారిగా నకిరేకల్‌కు వచ్చిన సందర్భంగా వివిధ మండలాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వచ్చి ఎమ్మెల్యేకు సోమవారం కనకదుర్గ ఆలయం వద్ద స్వాగతం పలికారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రచార రథంలో కనకదుర్గ ఆలయం నుంచి సాయిబాబా ఆలయం వరకు ర్యాలీగా వెళ్లి సాయిబాబాను దర్శించుకుని తిరిగి మెయిన్ సెంటర్‌లో బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రతి గడపకు చేరే విధ ంగా నాయకుడు, కార్యకర్త ముందుకుసాగాలన్నారు. మాయమాటలు చెప్పే కాంగ్రెస్ నాయకులను పాతరేయాలన్నారు. కాంగ్రెస్‌లో టికెట్ల కొట్లాటలు, అంతర్గత కుమ్ములాటలు తప్ప మరేం ఉండదన్నారు. కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే మ్యానిఫెస్టోను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. రూ.1,200 ఉన్న గ్యాస్ సిలిండర్‌ను రూ.400కే ఇస్తామని, సౌభాగ్యలక్ష్మి పథకం పేద మహిళలకు రూ.3 వేలు ఇచ్చే కార్యక్రమం మహిళలు సంతోషపడే విధంగా మ్యానిఫెస్టో ఉందన్నారు. మూడోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

### బీఆర్ఎస్ శ్రేణులను చూస్తే సంతోషంగా ఉంది

నకిరేకల్ ఎన్నికల ఇన్‌చార్జి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ శ్రేణుల ప్రభంజనం చూసి పట్టలేని సంతోషంగా ఉందన్నారు. ఏ సర్వేలు చూసినా గెలిచేది చిరుమర్తి లింగయ్యనే వస్తుందన్నారు. ఐదేండ్లు కంటినిండ నిద్రపోకుండా నియోజకవర్గంలో అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడ్డ వ్యక్తి మన లింగన్న అని కొనియాడారు. నకిరేకల్ నియోజకవర్గంలో మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, ఎంపీగా తాను ఉన్నానని, జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి ఉన్నాడని, గుత్తా సుఖేందర్‌రెడ్డి ఇలా అందరి ఆశీస్సులతో మరోసారి చిరుమర్తి ఎమ్మెల్యేగా గెలిపించుకుందామన్నారు. చిరుమర్తి లింగయ్యను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మిగిలి ఉన్న అభివృద్ధిని కొనసాగిస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, జడ్పీటీసీలు మాద ధనలక్ష్మీనగేశ్‌గౌడ్, బొప్పని స్వర్ణలతాసురేశ్, తరాల బలరాం, ఎంపీపీలు సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కొలను సునీతావెంకటేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు పట్టణాధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి, కౌన్సిలర్లు చౌగోని అఖిల లక్ష్మణ్, చౌగోని రాములమ్మా సైదులు, కందాల భిక్షంరెడ్డి, రాచకొండ సునీల్, గర్షకోటి సైదులు, బానోతు వెంకన్న, చింత స్వాతి త్రిమూర్తులు, పల్లె విజయ్, పోతుల సునీతారవీందర్, నాయకులు చల్లా కృష్ణారెడ్డి, సోమయాదగిరి, పాల్గొన్నారు.



నకిరేకల్ ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

### చెర్వుగట్టులో ఎమ్మెల్యే చిరుమర్తి పూజలు

నార్కట్‌పల్లి : సీఎం కేసీఆర్ చేతులమీదుగా బీఫామ్ తీసుకొని సోమవారం చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామిని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య దర్శించుకున్నారు. ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఎన్నికల ప్రచార రథాలను పూజలు చేసి ప్రారంభించారు. చెర్వుగట్టు గ్రామంలో మహిళలు ఎమ్మెల్యే నుదుటిపై కుంకుమ దిద్ది మంగళ హారతులతో స్వాగతం పలికారు. గ్రామ ంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 100 శాతం నెరవేర్చాలని తమరు మరోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పరుస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ యానాల అశోక్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## 'ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

చిట్యాల : ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. మండలంలోని గుం డ్రాంపల్లి గ్రామంలో సోమవారం బీఆర్ఎస్ ము ఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. గ్రామ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు అభిప్రాయబేధాలను పక్కకకు పెట్టి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అదే విధంగా బూత్ కమిటీల బాధ్యులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలకు ప్రచారం కల్పించాలని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 మంది ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు
- ఆమనగల్లు ఆలయంలో పూజలు చేసి ప్రచారం షురూ



ఆమనగల్లులోని రామలింగేశ్వరాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

వేములపల్లి, అక్టోబర్ 16 : బీఆర్ఎస్‌తోనే మిర్యాలగూడ నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని ఆమనగల్లులో పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేండ్ల క్రితం అభివృద్ధిని, ఇప్పటి అభివృద్ధిని ప్రజలు బేరీజు వేసుకొని తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు మోసపూరిత హామీలు ప్రకటిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే రాష్ట్రం గణనీయమైన అభివృద్ధిని సాధించిందన్నారు. సకల జనుల సంక్షేమానికి పథకాలు అమలు చేసిన ఘనత బీఆర్ఎస్‌దే అన్నారు. ఏదో ఒక పథకం ప్రతి గడపకూ అందినట్లు తెలిపారు. దేశంలో తెలంగాణ అభివృద్ధిలో నంబర్‌వన్ స్థానాన్ని దక్కించుకుందని, అది బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందన్నారు. దివ్యాంగుల పింఛన్ రూ.4వేల నుంచి రూ.6 వేలకు, ఇతరుల పింఛన్ రూ.5 వేలకు పెంచుతామని మ్యానిఫెస్టోలో చెప్పడం అభినందనీయమన్నారు. గెలిచిన సంవత్సరం లోపే ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తి చేయనున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గడ్డం స్పృధర్‌రెడ్డి, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, పేరాల కృపాకర్‌రావు, సర్పంచ్‌లు చిర్ర మల్లయ్యయాదవ్, చెరుకుపల్లి కృష్ణవేణి, దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ మేక లలిత, శ్రీరాంరెడ్డి, లక్ష్మీనారాయణ, రవి, ఇరుగు వెంకటయ్య, గురువారావు, దేవరాజు, వీరేందర్, ప్రసాద్, వెంకటేశ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి

- కంచర్ల భూపాల్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదిస్తే పనులన్నీ పూర్తి
- ఎన్నికల ప్రచారంలో జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి
- నల్లగొండను బంగారుకొండ చేస్తా
- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- పానగల్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభం



పానగల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల, పక్కన జడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి

నల్లగొండ, అక్టోబర్ 16 : 20 ఏండ్లుగా నల్లగొండ అన్ని రంగాల్లో వెనుకబడి ఉండగా సీఎం కేసీఆర్ హామీ మేరకు పూర్తిస్థాయిలో అభివృద్ధిలో దూసుకుపోతుందని, మరోసారి కంచర్ల భూపాల్‌రెడ్డిని గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగనున్నదని జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ నల్లగొండ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బండ నరేందర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి సీఎం కేసీఆర్ మరోసారి బీఆర్ఎస్ నుంచి బీఫాం ఇచ్చిన నేపథ్యంలో సోమవారం కంచర్లతో కలిసి పానగల్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. నల్లగొం డ నియోజకవర్గంలో ప్రస్తుతం రూ.1450 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అవి పూర్తి కావాలంటే మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడంతోపాటు ఎమ్మెల్యేగా భూపాల్‌రెడ్డి గెలువాల్సిన అవసరం ఉందన్నారు. విపక్షాలు ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చెప్పి కులం, మతం అని ఓట్లు దండుకునే ప్రయత్నాలు చేస్తారని, వారి మాటలు నమ్మకుండా కేసీఆర్ విజన్‌ను నమ్మి ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ తాను మొదటిసారి కూడా వెంకటేశ్వరాలయంలో పూజలు చేసి విజయం సాధించానని, ఈసారి కూడా ఇక్కడే పూజలు చేసి ప్రచారం చేస్తున్నందున ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. పానగల్‌ను గ్రామ వాతావరణం నుంచి పట్టణ వాతావరణంలోకి తీసుకురావాలనే ఆలోచనతో ఉదయ సముద్రంతోపాటు అన్ని ఆలయాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నానని, ఇదే అభివృద్ధి ఆగకుండా ముందుకు సాగాలంటే మరోసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు.

### మొదటి వార్డు నుంచి ప్రచారం షురూ..

పూజల అనంతరం ఒకటో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మధ్యాహ్నం రెండో వార్డులో, సాయంత్రం మూడో వార్డులో ఇంటింటి ప్రచారం చేసి తనను గెలిపించాలని కోరారు. అంతకుముం దు పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొనగా డప్పుచప్పుళ్లు, పటాకుల మోత నడుమ ప్రచారం ఉత్సాహంగా సాగింది. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలీ, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్, కౌన్సిలర్ ఆలకుంట్ల రాజేశ్వరీమోహన్‌బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, అభిమన్యు శ్రీనివాస్, కొప్పు క్రిష్ణయ్య, ఆలకుంట్ల నాగరత్నంరాజు పాల్గొన్నారు.

